# మనుష్యులు

రచన:
శ్రీ సుంకర భాస్కరరావు

'మనుష్యులు! ఏమి మనుష్యులో!' అనుకుంది కమల భర్త గురించి ఆలోచించినప్పుడల్లా ఆమె కామాట ఏలనో దానికదే నోటినుండి విసుగుదలతో ఊడి పడుతుంది.

కమల భర్త శంకర్. ఏదో మెడికల్ కంపెనీకి రిప్రజెంటేటివ్. అందానికి లోటులేదు. ఆరోగ్యాని కసలే కరువులేదు. డబ్బుకు లోటా అంటే అదీలేదు. అంటే అన్ని విషయాల్లోనూ ఏ లోటూలేని సంసారం అనుకోవాలి కమలది.

కారణం అత్తపోరులేదు. ఆడబడచుల సాధింపులేదు, ఆ ఇంటికంతటికీ కమలే పెద్ద. యజమాని. ఇల్లు పేరేగాని, ఆ ఇంట్లో వుండేది - కమల, ఆమె భర్త శంకర్. పనిమనిషి సుబ్బులు మాత్రమే. వారానికి ఆరురోజులు కేంపులోనే వుంటాడు శంకర్. పోతే, ఇక ఆ ఆరోజులో ఇంట్లో వుండేది కమల, సుబ్బులు మాత్రమే.

కమల చదువుకున్న సంస్కారంగల బుద్ధిమంతురాలు అని అంటే ఏ ఒక్కరూ కాదని ఎదురు చెప్పలేరు. చదువుంటే చాలు, సంస్కారం వుంటుంది' అని అనుకోవటం పొరపాటు అయినా, 'చదువుకున్న వాళ్ళకే సంస్కారం వుండదు', అనుకుంటే పొరపాటు కాదా! 'అసూర్యం పశ్య' అని చెప్పుకోబడటంకోసం నాలుగ్గోడలమధ్య వుక్కిన చాందసురాలు కాదు కమల. అలా అని 'అల్ట్రా మోడర్న్' పేరిట చిన్న హేండ్‌కర్చీఫ్‌నే సివిలైజ్డ్ డ్రెస్‌గా భావించే వెర్రినాగమ్మ అసలేకాదు. సంస్కారం అని చెప్పేక ఇంత చెప్పటం వ్యర్థమే అవుతుందేమో!

శంకర్ మనుష్యుల్లో పుట్టిన మనిషి. అతన్ని తెల్సుకునేవరకూ అతనూ 'ఓ మనిషేనా?' అనిపిస్తుంది. నిజమే! మనుష్యులన్న తరువాత పొరపాట్లు చేయటము సహజమే. అయితే ఆ పొరపాట్లని పొరపాట్లగా గుర్తించినపుడే అతను నిజమైన మనిషి. అంతేకాదు శంకర్ అందరూ తెల్సినా, అంగీకరించని నిజాన్ని నిర్భయంగా అంగీకరించాడు.

శేఖర్ మొదట శంకర్‌కి మిత్రుడు. తరువాత కమలకి మిత్రుడు. అంటే భార్యాభర్త లిద్దరికీ స్నేహితుడు. ఇతనో విచిత్రమైన వ్యక్తి. జీవితంపై ఇతనికి ద్వేషం. ఆడవాళ్ళపై అలుక. ఒక్కోసారి ఇతని మాటలు అయోమయం. అయినా వాటికి అర్థం లేదనలేము.

శంకర్ కేంపుమీద పోయి నాల్గురోజు లయింది. ఈ నాల్గురోజులనుంచి కమల మనసేమీ బాగలేదు. మనసు ఏ నవలమీదికీ వెళ్లటంలేదు. ఏ పుస్తకం చదువుదామన్నా మనసు మరో మార్గంలో ఆలోచిస్తుంది.

పైన మంచు కురుస్తుంది. తెల్లని పాలనురుగులాంటి వెన్నెల. చల్లని ప్రకృతి. శరీరంలో ఏదో తీయని బాధ. మనస్సుల్లో ఎన్నో వూహాల బారులు.

రాత్రి తొమ్మిదిన్నర దాటింది. తలుపు చప్పుడైంది. ఆలోచనలకి అంతరాయం కలిగింది. తలుపు తీసింది. శేఖర్ వచ్చాడు లోనికి. శేఖర్‌కి ఎదురుగానున్న సోఫాలో కూర్చుంది కమల.

'శంకర్ యింకా రాలేదా?'

'లేదు' అంది కమల.

'నీకెలా తోస్తుంది' అడిగాడు శేఖర్ కమలని.

'నా ఆలోచనల్లోనే కాలం గడిచిపోతుంది.'

'ఈ జీవితం నీకెలా వుంది?'

'ఎలాగుందో ఎప్పుడూ ఆలోచించలేదు!' అంది కమల.

'నాకు మాత్రం రోజురోజుకీ చనిపోవాలనిపిస్తుంది' గంభీరంగా అన్నాడు శేఖర్.

'ఏం? బ్రతకలేనివాళ్ళు చావలేరని కూడా నీకు తెలీదా?'

'అదెలా? బ్రతకగల్గినవాళ్ళు చావలేరు - వాళ్ళ మనస్సు నిరోధిస్తుంది కాబట్టి. బ్రతకలేనివాళ్ళు ఎలా చావలేరు?' అన్నాడు శేఖర్.

'చావటంకంటె బ్రతకటం సులభం. చావాలనుకున్నా ఈ మనుష్యలోకం మనల్ని చావనీయదు! అలా చావనీయకుండా ఒక విధంగా మనల్ని బ్రతకనిస్తుంది. ఎవరూ అడ్డుపడని బ్రతకటమే చాతకానప్పుడు అందరూ వ్యతిరేకించే చావటమే అంత సులభమా?'

కమల రీజన్‌ని శేఖర్ ఒప్పుకోలేకపోయినా, ఒక విధంగా ఖండించలేకపోయాడనే చెప్పాలి.

'ఎలాగయినా నేను బ్రతకను! మనిషిని మనిషే మోసంచేసే యీ లోకంలో బ్రతకటం నాకిష్టంలేదు. అందులోనూ, ఈ ఆడవాళ్ళు వుంటున్న లోకంలో అసలు బ్రతకలేను...'

'ప్రతీసారీ ఆడవాళ్ళని నిందించటం శేఖర్‌కి అలవాటయింది. కమలకి ఎదురు ప్రశ్నలతో, తన వాదంతోనే శేఖర్ పాయింట్‌ని ఖండించటమూ అలవాటయిపోయింది.

'నిన్ను ఒక స్త్రీ మోసంచేస్తే అందరూ మోసం చేస్తారనుకోవటం పొరపాటు కాదంటావా శేఖర్. ఆడది అమృతమూర్తి. ఆడది లేకుంటే మగవాడి జీవితమే దుర్లభం. అందులోనూ నచ్చిన ఆడది లేకపోతే దగ్గరలో_ '

'అంతా మిథ్య. బంధాలు పెంచుకుంటే ఎప్పటికీ బాధలు తప్పవ్. అంటీ అంటకుండా వుండటమే ఈ బాధలు లేకుండా చేసుకోవటానికి మార్గం. గీత చెప్పేదీ అదే! ఆడది నిన్ను మోసంచేయకపోతే యీ సంసారం అనే రొంపిలో దిగబడుదును. కుడితి కుండలో ఎలుకలా వూపిరి సలపక చనిపోయివుందును. హాయిగా వూపిరి పీల్చుకుని చావటమే హాయిగా వుంటుంది.'

ఈ విధమైన వైరాగ్యభావం శేఖర్‌కి క్రొత్తకాదు. కమలకి యీ మాటలు వినేకొలదీ అతనికి సంసారప్రీతి గలుగజేద్దామనే తాపత్రయం ఎక్కువ కాసాగింది.

గోడ గడియారం పది గంటలు కొట్టింది. కిటికీలోంచి చల్లని చలిగాలులు వీస్తున్నాయి. శేఖర్ కిటికీ దగ్గరగా పోయి, కిటికీలోంచి వెలుపలి గార్డెన్‌లోనికి చూస్తూ నిల్చున్నాడు. మల్లెలని పిగ్గుపరచే వెన్నెల. వెన్నెలలో సన్నజాజి పందిరినుండి సౌరభం సూటిగా వచ్చి శేఖర్ నాసికారంధ్రాలగుండా మెదడుకిచేరి బైటాయిస్తుంటే, అతని మనసు ఏదో తెలియని విధంగా ఫీలవసాగింది.

అతనికంటె స్ట్రాంగుగా ఆ మత్తుకి కమల మనసు గాలిలో తేలిపోసాగింది. కాళ్ళు తడబడుతూ వుండగా వచ్చి, వెనకగా శేఖర్ భుజంపై చేయివేసి తన వైపు త్రిప్పుకుంది. శేఖర్ వంట్లో కరెంటు పాసయి ఎర్తయిపోతున్నట్లనిపించింది. ఏదో క్రొత్తరకం అనుభవం.

కమలదే 'ఇనీషియల్ అడ్వెంచర్' అయింది. 'శేఖర్!' అంటూ శేఖర్‌ని కౌగలించుకొంది. ఒక్క క్షణం అనంతరం, శేఖర్ గతంనుండి బయటపడ్డాడు, బెదిరిపోయాడు. ఎవరు ఎవర్ని కౌగలించుకున్నారో, తప్పెవరిదో తెల్సుకోలేని పరిస్థితిలో 'క్షమించు కమలా! తప్పయిపోయింది!' అంటూ వెనుదిరిగైనా చూడకుండా వీధి గుమ్మంవైపు నడచాడు ప్రవర శేఖరుడు.

ఈ సంఘటనపై ఎన్ని గంటలు ఆలోచించిందో గాని, ఆ మర్నాటికల్లా కమల కళ్ళు నిద్రలేక చింతనిప్పులే అయిపోయాయి.

ఆవేళే శంకర్ టూర్‌నుండి తిరిగివచ్చాడు. భార్య కమల కళ్ళు చూసి 'రాత్రి నిద్ర పట్టలేదా?' అని అడిగాడు.

'లేదు. ఆలోచనలతో సరిపోయింది రాత్రంతా'అంది కమల.

అంతకంటె ఎక్కువ ప్రశ్నించటానికి కూడా ఖాళీ లేదేమో శంకర్‌కి.

కమల మాత్రం తన కథని భర్త శంకర్ ముందు దాయతలచలేదు. ఉన్నదున్నట్లు నిర్భయంగా చెప్పటంలోనే ఆమెకి ఆనందం.

తను శేఖర్‌వైపు ఆకర్షితురాలైనదని, శేఖర్‌మాత్రం బెదిరిపోతున్నాడని భర్త శంకర్‌తో ఇన్‌డైరెక్టుగా చెప్పింది కమల.

శంకర్ యీ విషయం ఏమీ అనలేదు. ఆలోచించుకుంటున్నాడు. బహుశా మొదటిసారిగా ఆలోచించిన విషయం _ ఏ విషయం ఆలోచించాలన్నా తగినంత సమయం కావాలనే నేమో!

శంకర్ యిలా ఆలోచించాడు__కాలం మారిపోయింది. మారిపోతుంది. క్రిందటి రెండేళ్లలో భార్య మారినా, తనకి నమ్మకద్రోహం చేసినా, తప్పు తన భార్యది అవదు.

తను ఇన్నాళ్లబట్టి ఒక నూతిలో వున్నాడు. తన భార్యని తను ప్రేమించాడు. అయినా తను మాత్రం భార్యని బయటవదిలి, తనొక్కడూ నూతిలో జలకీటకాలతో ఇన్నాళ్ళూ కాలం గడిపాడు. ఇప్పుడు బయటికివస్తే _ నూతి బయట అంతా అడవి. అడవిలో దూరంగాపోతే, అడవిమధ్య తన భార్య వివస్త్రయై ఓ రాతి బండమీద కూర్చుంది.

శంకర్ కేంపుకి పోతున్నాడు. ఆ రాత్రి డ్రాయింగ్

# రాలిన గులాబి +

రచన:
కుమారి తాళ్ళూరి పర్వతవర్ధని.

(గత సంచిక తరువాయి)

కాని ఈసారి కామేశ్వరరావుగారు బాగా పట్టుబట్టారు.

ఆ రాత్రి పక్కమీద నిద్ర పట్టక అటూ ఇటూ దొర్లసాగింది. ఆలోచనలు ఆమె మనస్సును అల్లకల్లోలం చేస్తున్నాయి. తమకు ఉన్న ఆస్తి ఒక్కటే-అది పొలం. ఆపొలాన్ని అమ్మివేసి తనకు పెండ్లి చేస్తే జరిగేదేవిటి?

తండ్రికి కుటుంబం పరువు ప్రతిష్ట ముఖ్యం. పెద్ద కుమార్తె పెండ్లి చేస్తేగాని తరువాత వారి సంగతి ఆలోచించటానికి వీలుకలుగదు. ఉన్న పొలం అమ్మి తన పెళ్ళిచేస్తే మిగతా వారి గతి!

చెల్లెళ్ళిద్దరూ క్రూరంగా చూస్తూ అడిగినట్లయింది: 'నీ స్వార్థంకోసం-మా జీవితాలు శనమైనాయి-నీ పెండ్లికి పొలం అమ్మారు-మాకింకేం మిగిలిగింది -మరి మా పెళ్ళి జరిగేదెట్లా!...నీలాంటి వారం కామా? మాకూ కోర్కెలు లేవా! మాకూ సుఖం అక్కర్లేదా? మాకు పెండ్లి అనవసరమా?' భయంగా కనులు మూసుకుంది కవిత.

తమ్ముళ్లు జాలిగా చూస్తున్నారు - 'నీకు పెళ్ళయిందక్కా - నీవు హాయిగా నేవున్నావు- మా గతో...ఎంత హీనంగా బ్రతుకుతున్నామో చూడు - రోజుకొక్క పూటన్నా తినటానికి లేదు - ఆ పొలం నీకే చెల్లింది- మేము ఇంకెన్ని రోజులు బ్రతుకుతామో...'

కవిత హృదయం ఆలోచనలతో దహించుకుపోయి ద్రవిస్తోంది.

మరణశయ్యపై తండ్రి - 'నీకు పెండ్లి చేశాను కవితా. నీ జీవితం బాగు చేశాను నేనేమైనానో చూడు. మంచందిగే ఓపిక లేదు నీ తరువాత వాళ్ళను చూసే శక్తిలేదు. ఈ రోజో రేపోనన్న [illegible]గం...'

'అమ్మా' అంటూ అరచింది మాట గొంతుక పెగలని కవిత.

'చాలమ్మా-కవితా...నీ ఒక్కదానికోసం

---

రూమ్‌లో శంకర్, అతని భార్య కమల, స్నేహితుడు శేఖర్—ముగ్గురూ కలిసి కూర్చున్నారు.

శంకరే ముందుగా నిశ్శబ్దాన్ని బ్రద్దలు చేశాడు— 'మన మనోబలం వున్నతమైనది కాదు. ఏమంటే, మనం నిర్మించుకున్న కొన్ని సిద్ధాంతాలమీదనే మనం ఆధారపడివున్నాం. కాని మన అవసరాలు వాటిని పాటించవ్. అందుచేత, అవసరమైన విషయం ఏమిటంటే, వాటన్నిటినీ మించిపోయి – ఎవరికివారు ఆత్మాశ్రితులై, ఎవరికి తోచినట్లు వాళ్ళు వాళ్ళు అవసరాల కనుగుణంగా నడచుకోవాలి.'

'శంకర్! నీ వనుకున్నట్లు కాక, మన జీవితాలపై ఆ నియమాలబలం అధికం. ఆ నియమాలని వుల్లంఘించకూడదు. వాటిని అతిక్రమించదలచి, మనుష్యులు అనేక కష్టాలకి లోనౌతారు.'— అన్నాడు శేఖర్, శంకర్‌కి జవాబుగా.

కమల కూడా వూరుకోలేకపోయింది. ఇలా అంది— 'మనం ఎల్లప్పుడూ ఆలోచిస్తుంటాం. అందుచేతనే సమస్యలు బయలుదేరుతుంటాయి. ఆలోచించటమే మానేస్తే అంతా సక్రమంగానే జరుగుతుంది.'

శంకర్‌కి ట్రెయిన్ వచ్చే టైం అయింది. రిక్షాని పిలిచి, శంకర్ రిక్షా ఎక్కాడు. రోడ్డు మలుపు తిరిగే వరకూ అలాగే చూస్తూ వుండిపోయ్యాడు శేఖర్. అగోచరంలోకి చూస్తూ, ఆలోచనలు ఎలా మానాలా అని ఆలోచిస్తుంది కమల.